# రైతులకు నష్టం వాటిల్లకుండా చర్యలు




ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 10 జనవరి, 2024 | పేజీలు :6

# ఆధునిక సాగు పద్ధతులతో మంచి ఉత్పత్తి



### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** ఆధునిక సాగు పద్ధతులతో మంచి ఉత్పత్తి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ & సర్వీసెస్ ఆధ్వర్యంలో 4 డ్రోన్ వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయడం ద్వారా రైతులకు మరింత లాభం లబ్ధి చేకూరుతుందని, వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా నాట్లు వేయటం , పురుగుల మందు, గడ్డి మందు స్ప్రే చేయడం, ఎరువుల వినియోగం వంటి వాటికి డ్రోన్ సేవలను వినియోగించవచ్చని అన్నారు.ఈ సేవలు అవసరమైన రైతులు బంధం పల్లి లోని శ్రీ విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ & సర్వీసెస్ ను సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి, విగ్నేశ్వర డ్రోన్ నిర్వాహకులు రమేష్ ,సంపత్, మహేందర్ ,అఖిల్, రాజు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలై తరలి వెళ్లిన అయ్యప్ప దీక్ష స్వాములు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** మండల కాలము 41 రోజుల శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష ఆచరించి తదనంతరం ఇరుముడి కట్టుకొని గురువారం శబరిమలై యాత్రకు బయలుదేరారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని భీమ్ రాజు పల్లి గ్రామానికి చెందిన బొమ్మెన కుమార్, నరేందర్, ముక్తామని గురు స్వాములు చిల్వాకోడూర్ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురుస్వాములు గంధ వేణు, గంధం పరంధాములు, అల్లాడి వెంకన్న ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామిని భక్తిశ్రద్ధలతో కొలిచి ఇరుముడి కట్టుకుని పూజలు చేసి, పేటతుల్లి ఆడి అనంతరం వాహనంలో శబరిమలై యాత్రకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తొట్ల లక్ష్మీరాజం, గర్వందుల గంగన్న, తాండ్ర శంకర్, పరిమి మహేందర్, వేణు, సాయి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# కబ్జాచేస్తున్నారు..
## ఐకెపి కేంద్రంకు భూమి ఇవ్వండి..!

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని బండలింగంపల్లి గ్రామస్థులు,గౌడసంఘం సభ్యులు గ్రామభివృద్ధి కోసం భూమి కబ్జాకు గురవుతుందని ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్ రాంచంద్రం కు వినతి పత్రాన్ని అందించారు.గురువారం ఫ్లెక్సి తో ఎమ్మార్వో కార్యాలయన్ని ముట్టడించారు.వివరాలలోకి వెళితే అదే గ్రామంలో 262 గ్రామ సర్వేనంబర్‌లో గల భూమి పన్నెండు ఎకరాల 38గుంటలు ప్రభుత్వభూమిని కొంతమంది కబ్జాకు పాల్పడుతున్నారని ఓసామాజిక వర్గంపై ఆరోపణలు చేశారు.ఆభూమిని దౌర్జన్యంగా తీసుకుని సాగు చేసుకుంటున్నారని బండలింగంపల్లి గ్రామస్థులు చెప్పారు.ప్రభుత్వభూమి గ్రామ అవసరాలకు గాని,డెవలప్‌మెంట్ కోసం వడ్ల కొనుగోలు కేంద్రానికి కేటాయించాలని కోరుతు వినతి పత్రాన్ని అందించారు.ఆయొక్క భూమిని ఎవరుకూడా పండించకుండా చట్టపరంగా మాకు న్యాయం చేయాలని బండలింగంపల్లి వాస్తవ్యులు,గౌడ సంఘ సభ్యులు వేడుకున్నారు.అందుకు గాను సమస్యను జఠిలం చేయకుండా మీకు చట్టపరంగా,ప్రభుత్వభూమిని ఎవరికి ఇవ్వాలో నిర్ణయించి ఇస్తామని తహసీల్దార్ రాంచంద్రం మాటిచ్చారు.పోలీసులు బారీ బందోబస్తు మధ్య ఎలాంటి అవాంచనీయ సంఘటన జరుగకుండా చూశారు,



# హంతకులను ఉరి తీయాలి



### జర్నలిస్టుల రక్షణకు కఠిన చట్టాలు రుపొందించాలి
### టియూడబ్ల్యుజె ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘన నివాళి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** చత్తీస్ గడ్ రాష్ట్రం బస్తర్ జిల్లా బీజాపూర్ ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాశవీకంగా హత్య చేసిన హంతకులను వెంటనే ఉరి తీయాలని కరీంనగర్ టియూడబ్ల్యుజెయూ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. గురువారం సాయంత్రం నగరంలోని గీతా భవన్ చౌరస్తా తెలంగాణ చౌక్‌లో జర్నలిస్టులు కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్ కొయ్యడ చంద్రశేఖర్ మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తే విలేకరులపై దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. జర్నలిస్టు రక్షణ కోసం కఠిన చట్టాలు తీసుకురావాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉత్తమ సమాజ నిర్మాణం కోసం అహర్నిషలు శ్రమించే జర్నలిస్టులపై కక్షపూరిత వ్యవహారం సరైన విదానం కాదన్నారు. 120 కోట్ల అవినీతిని బయటపెట్టినందుకే హత్య చేయడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఇలాంటి సంఘటనలు దేశవ్యాప్తంగా ఎక్కడ జరిగిన జర్నలిస్టులు సంఘటితంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గాజుల వెంకటేష్, ఉపాధ్యాక్షులు గాండ్ల సంపత్, ఏ. శేలేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి పూల సంపత్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి యు. రవీందర్, ఐజెయూ జాతీయ కౌన్సిల్‌సభ్యులు జె. మారుతి స్వామి, రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులు నర్సింగోజు మహేంద్ర చారి, స్పోర్ట్స్ అండ్ కల్చర్ కమిటీ కన్వీనర్ వి. సదానందం, కార్యవర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, ఎండి. రఫీ, రేండ్ల నరసింగం, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియ ప్రతినిధులు పూదరి వెంకటేష్, ఎండి. అలీముద్దీన్, వేణుగోపాలరావు తదితరులు ఉన్నారు.

## వ్యవసాయశాఖ

## సలహాదారుతో ఎమ్మెల్యే భేటీ

ప్రజాపక్షం/నిజాంసాగర్/పిట్లం: త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతా రావు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, సీనియర్ రాజకీయ నాయకులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డితో గురువారం భేటీ అయ్యారు. స్థానిక ఎన్నికల వ్యూహాలు, తాజా రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడంపై ఇరువురు నేతలు చర్చించారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకునేలా స్థానిక నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశంపై చర్చించారు. వారితో పాటు ఎన్ఆర్ఐ, వ్యాపారవేత్త భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ

ప్రజాపక్షం/నిజాంసాగర్: బిచ్కుంద డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఇంద్రసేన్ నిజాంసాగర్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాలు, ఎరువుల దుకాణాలు, గాయత్రి చెక్కెర కర్మాగారంలో ఉన్న ఎరువుల గోదాంను గురువారం తనిఖీ నిర్వహించారు. ఇతర ఎరువులు, యూరియా నిల్వలు, నిల్వ పట్టికలను పరిశీలించారు. యూరియా కొరత లేకుండా రైతులకు అవసరమైన మోతాదులో ఎప్పటికప్పుడు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఆధార్‌కార్డు తీసుకు వచ్చిన రైతులకు ఈ పాస్ యంత్రం ద్వారా అవసరమైన ఎరువులు విక్రయించాలని ఆదేశించారు. అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అమర్‌ప్రసాద్, వ్యాపారులు ఉన్నారు.

## పాఠశాలలో

## సంక్రాంతి వేడుకలు

ప్రజాపక్షం/బోధన్: బోధన్ పట్టణంలోని ఇందూర్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కొడాలి కిషోర్ ఆధ్వర్యంలో గురువారం సంక్రాంతి పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు సుధారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి బోగి, సంక్రాంతి, కనుమ పండగ ప్రత్యేకతను తెలిపేలా పాఠశాల ఆవరణలో ముగ్గులు వేశారు. అనంతరం విద్యార్థులకు సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు శ్రీనివాస్, కృష్ణమూర్తి, జయ ప్రకాష్, హరికృష్ణ, సురేష్, కల్యాణ్ పహాడే, ముఖ్య అతిథులుగా హజర య్యారు. అనంతరం వారు సంక్రాంతి పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే తనిఖీ

ప్రజాపక్షం/మామడ : మామడ మండలంలోని కొరటికల్,బందల్ ఖానాపూర్, పోతారం,అనంతపేట్,పొన్కల్,ఆరెపల్లి తదితర గ్రామాల్లో ఇందిరమ్మ సర్వేను ఎంపీడీవో సుశీల్ రెడ్డి గురువారం సూపర్ చెక్ చేశారు.ఇప్పటి వరకు పంచాయతీ కార్యదర్శులు చేసిన సర్వేను స్వయంగా వెళ్లి సూపర్ చెక్ చేశా రు.ఆయనతో పంచాయతీ కార్యదర్శులు అక్షిత, మోహన్,సుజాత ఉన్నారు.

## జర్నలిస్టులపై తప్పుడు కేసులు బనాయించడం సరికాదు

ప్రజాపక్షం/ దండేపల్లి : వాస్తవాలను వెలికితీస్తున్న జర్నలిస్టులపై తప్పుడు కేసులు బనాయిస్తూ వేధించడం సరికాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తోట్ల మల్లేష్ అన్నారు. జన్నారం మండలంలో ఫారెస్ట్ అధికారులు తప్పుడు కేసులతో వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్నారం మండలం మహ్మదాబాద్ సమీపంలోని కడెం ఉప కాలువలో పడి ఉన్న జింక మృత కళేబరం వార్తను ప్రసారం చేసిన రిపోర్టర్ రాజేష్ పై కక్ష్యపూరితంగా వ్యవహరించి తన క్రింది స్థాయి సిబ్బందితో తప్పుడు వార్త అంటూ అసత్య ప్రచారం చేసి ఫిర్యాదు చేయించడం శోచనీయమని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా వ్యవహరిస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న జర్నలిస్టులను తప్పుడు కేసులతో బెదిరించాలనుకోవడం హేయమైన చర్య అని అసలు అక్కడ ఉన్న జింక కళేబరం ఏమైందని, జింక మృతి గల కారణాలపై అటవీ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు వన్యప్రాణులను రక్షించలేక పోతున్న అటవీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జన్నారం ఎఫ్ఆర్ఓ జర్నలిస్టుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని మార్చుకోకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఎస్ఎస్ఎఫ్ భూములపై సబ్ కలెక్టర్ విచారణ



ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండల పరిధిలోని ఎస్ఎస్ఎఫ్ భూములపై బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో విచారణ చేపట్టారు. ఈ మేరకు గురువారం ఎడపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్ఎస్ఎఫ్ భూములకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. తహసీల్దార్ ధన్వాల్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎస్ఎస్ఎఫ్ భూములకు సంబంధించిన పట్టా పుస్తకాలు కొన్ని పెండింగ్‌లో ఉండటంతో ఎస్ఎస్ఎఫ్ కోర్ కమిటీ ఇన్‌ఛార్జి విశ్వనాథం ను వివరాలు అడిగి తెలుసుకొని దీనికి గల కారణాలను, రికార్డులను పరిశీలించి తహసీల్దార్ ను వివరణ కోరారు. అలాగే మండలంలో పలు భూములకు సంబంధించి వివరాలు సేకరించారు.

## లయన్స్ కంటి ఆస్పత్రికి చెక్కు అందచేత



ప్రజాపక్షం/బోధన్: బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ కంటి ఆస్పత్రికి కెవి రెడ్డి కుటుంబ సభ్యులు రవీందర్ రెడ్డి సహకారంతో గురువారం వెంకట్ ప్రభురెడ్డి దంపతులు లయన్స్ క్లబ్ ప్రతినిధులకు రూ.25లక్షల చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. కె.వి రెడ్డి కుటుంబం బోధన్ లయన్స్ క్లబ్ కంటి ఆస్పత్రికి 1993 నుంచి సహాయం చేస్తున్నారని అన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా 68లక్షల రూపాయాల వరకు నిధులు అందచేశారన్నారు. రూ.25లక్షల నిధులతో రెట్నో పద్ధతి ద్వారా కంటి పరీక్ష యంత్రం అందుబాటులోకి తీసుకవచ్చేందుకు ఉపయోగిస్తామని అన్నారు. ఈ రెట్నో పద్ధతి యంత్రం ద్వారా దయాబెటిక్ మధుమేహం రోగులకు కంటి పరీక్ష, కంటి ఆపరేషన్ చేసేందుకు అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు బస్వేశ్వర రావు, కొడాలి కిషోర్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రజాపక్షం/బోధన్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు హామీని విస్మరిస్తూ రైతులను మోసం చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, బోధన్ మాజీ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా అన్నారు. గురువారం నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి చౌరస్తా నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలు దేరి బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా బోధన్ మాజీ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎకరాకు ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్న హామీని విస్మరిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గిర్దావర్ గంగారెడ్డి, రవీందర్ యాదవ్, వెంకటేశ్వర్ రావు దేశాయ్, నక్క లింగారెడ్డి, నాగేంద్ర బాబు, శ్రీనివాస్, సంజీవ్, రజాక్, కృష్ణ, రవి శంకర్ గౌడ్, సాగర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్లను కాదని కొత్త వారికి పదవులా ?




ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : 20 ఏళ్లుగా సభ్యత్వ నమోదు చేసిన సీనియర్లను కాదని కొత్తవారికిపదవులు ఇవ్వటం ఏంటని మహిళ కాంగ్రెస్ నాయకురాలు రేవతి ప్రశ్నించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డబ్బులు ఇచ్చిన వారికి పదవులు కట్టబెట్టారని ఆరోపిస్తూ మహిళ కాంగ్రెస్ స్టేట్ ప్రధాన కార్యదర్శులు పద్మ, మల్లికా, సుజాత, తంబాకు చంద్రకళ, స్టేట్ సెక్రటరీ మల్లిక, టౌన్ ప్రెసిడెంట్ రేవతి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి పని చేయని వాళ్లను, రతి సారి పార్టీలు మారే వాళ్లకు పదవులు ఇవ్వటం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ పార్టీలో డబ్బులు విలువ ఉంది గానీ పనిచేసే వారికి విలువ లేదా అని ప్రశ్నించారు. డబ్బులు తీసుకుని పోస్టులు ఇవ్వటం దరిద్రమైన పని అని, కాంగ్రెస్ పార్టీ అంటే గరీబోళ్ల పార్టీ అని చెప్పి డబ్బులు ఇచ్చిన వారికి ఇవ్వటం సరికాదన్నారు. మాకు స్టేట్‌లో పోస్టులు ఇచ్చి వయస్సు ఎక్కువైందని, సరిగ్గా పని చేయటంలేదని సాకులు చెబుతూ నిజామాబాద్ నుండి మరో ముగ్గురికి పోస్ట్ ఇవ్వటం సరికాదన్నారు. టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చొరవ తీసుకుని కష్టపడి పని చేసిన వారికి పార్టీని వీడకుండా ఉన్న వారికి న్యాయం చేయాలని కోరారు. పార్టీలు మార్చి జెండాలు మార్చేవాట్లకు పదవులు కట్టబెట్టడం మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందన్నారు.

## గ్రామసంఘాల సహాయకులకు శిక్షణ

ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ మండలంలోని ఇందిరా క్రాంతిపథం కార్యాలయం ఆవరణలో గురువారం నాడు గ్రామ సంఘాల సహాయకులకు, మండల, గ్రామ సమాఖ్యల బైలా పై ఏపీఎం రాంనారాయణగౌడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాంనారాయణగౌడ్, మండల సమాఖ్య పాలకవర్గం సభ్యులు, ఆయా గ్రామ సంఘాల అధ్యక్షులు, గ రామ సంఘం సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను

## సందర్శించిన నోడల్ అధికారి

ప్రజాపక్షం/పిట్లం: పిట్లం మండలంలోని పెద్దరాంపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల క్లస్టర్ పరిధిలోని ఆయా పాఠశాలలను మండల నోడల్ అధికారి రమణరావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలు అవుతున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమానికి సంబంధించి పరీక్ష పేపర్ల పరిశీలించి రిపోర్టులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఎఫ్ఏ3 మార్కులను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. ప రతీ పాఠశాలలో సిబ్బంది వ్యక్తిగత వివరాలు ఫొటోలతో సహ ప్రదర్శించేలా చూడాలన్నారు. పాఠశాలలో ఆయా రకాల రిజిస్టర్లు, రికార్డులు, రిపోర్టులు అన్ని అప్‌డేట్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థుల అభ్యాసన స్థాయిని పరిశీలించారు. అన్ని పాఠశాలల పనితీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో చిల్లర్గి పాఠశాల ప రధానోపాధ్యాయులు హేమలత, సిబ్బంది శ్రీనివాస్, నవీన్, నీషాద్, పర్వీన్, విఠల్, హరిజనవాడ, చిల్లర్గి పాఠశాల శోభ, పారడ్‌పల్లి రవిబాబు, కోరన్‌పల్లితాండా సురేష్, పారడ్‌పల్లితాండా ప్రవళిక, సీఆర్‌పీలు గోపాల్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీపై ప్రజలు,

## వాహనదారులకు అవగాహన



ప్రజాపక్షం/పిట్లం: పిట్లం మండలకేంద్రంలోని 161 జాతీయ రహదారి శివాజీ మహరాజ్ విగ్రహం వద్ద పిట్లం పోలీసులు ఎస్సై రాజు ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ, సురక్షితంగా గమ్యాన్ని చేరుకునే అంశంపై ప్రయాణికులకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారు మాత్రమే వాహనాలు నడపాలని, వాహనం నడిపే ముందు వాహనం కండిషన్ చెక్ చేసుకోవాలని, ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కార్లలో వెళ్ళే వారు సీటు బెల్టు తప్పదన్నారు. జంక్షన్ల వద్ద వాహనాన్ని నెమ్మదిగా నడపాలని, వాహనం బ్రేక్ డౌన్ అయినప్పుడు భద్రత సూచికలను రోడ్డుపై ఉపయోగించాలని, పశువుల కాపర్లు, యజమానులు తమ పశువులను రోడ్లపైకి రాకుండా జాగ్రత్త పడాలన్నారు. సర్వీసు రోడ్డుపై ప్రయాణం వేగం కేవలం 40 కి.మీ లకు మించరాదన్నారు. జాతీయ రహదారులపై ప్రయాణించేటప్పుడు సైన్ బోర్డును అనుసరించాలని, అత్యవసర సమయంలో హైవే కంట్రోల్ రూం 9100011850, పెట్రోలింగ్ వాహనాలు 9100011851, 9100011852, 9100011853కి, అంబులెన్స్ 9100011854, ఎన్‌హెచ్ఏఐ హెల్ప్‌లైన్ నెంబర్ 1033కి కాల్ చేయాలని వారు అవగాహన కల్పించారు.

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన

## కంజర పాఠశాల విద్యార్థి

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : కంజర పాఠశాల విద్యార్థి నవదీప్ సాయి రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాలచారి తెలిపారు. జనవరి 7 నుండి 9 వరకు జడ్చర్లలో జరిగిన రాష్ట్రస్థాయి బాలవైజ్ఞానిక ప్రదర్శన ఆర్‌బివివిఎస్‌పి రాష్ట్రస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో గణిత నమూనాలు గణాంకఆలోచనలు అనే విభాగంలో జడ్పీహెచ్ఎస్ కంజర పదవ తరగతి విద్యార్థి రాచర్ల నవదీప్ సాయి జనవరి 21 నుండి 25 వరకు పుదుచ్చేరిలో జరిగే దక్షిణ భారతదేశ స్థాయి ఆర్‌బివివిఎస్‌పి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాలచారి తెలిపారు. ఈ స్థాయిలో విద్యార్థి విజయం సాధించటానికి విశేష కృషి చేయాలని గైడ్ టీచర్ గణిత ఉపాధ్యాయులు ఆర్.గోపాలకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు.

# పన్నులపై ఉన్న శ్రద్ధ పరిశుభ్రతపై లేకపాయే

## పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న పల్లె దవాఖాన



ప్రజాపక్షం /రామకృష్ణాపూర్ : మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలోని ప్రభుత్వ పల్లె దవాఖాన అడవిని తలపిస్తుంది. ఆసుపత్రి చుట్టు పరిసరాలు చెత్త చెదారం తో దర్శనమిస్తూ రోగులకు స్వాగతం పలుకు తుంది. దీంతో అధికారులకు పన్నుల పైన వున్నా శ్రద్ధ పరిశుభ్రతపై లేదని స్థానిక ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్‌లో గల పల్లె దవాఖానకు ప్రజలు ఆరోగ్యం బాగాలేక పరీక్షల నిమిత్తం వస్తే పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి దర్శనమిస్తున్నాయి. పల్లె దవాఖాన లో ప్రతి బుధ, శనివారం పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు టీకాలు వెయ్యడం జరుగుతుంది. నవజాత శిశువులు, బాలింత మహిళలు ఎక్కువ శాతం ఆసుపత్రికి వస్తుంటారు. పిల్లలకు టీకాలు తీసుకోవడానికి వస్తే క్రిమి కీటకాలు, ఈగలు, దోమలు బారినపడి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉంది. ప్రస్తుతం హెచ్ఎంపివి వైరస్ దేశవ్యాప్తంగా ప్రబలుతున్న వేళ ఆసుపత్రి చుట్టుపక్కల అపరిశుభ్రంగా ఉండడంవల్ల వైరస్ వేగంగా వ్యాపించే అవకాశాలు ఉన్నాయని స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

**మురికి నీటి మధ్యలో తాగు నీటి పంపు...**

పల్లె దవాఖానలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మంచి నీటి పంపు మురుగునీటి మధ్యలో దర్శనమిస్తుంది. గతం లో చేతి బోరు పంపును ఏర్పాటు చేస్తే హాస్పిటల్ భవన నిర్మాణం క్రమంలో అప్పుదున్న కమిషనర్, కాంట్రాక్టర్ కుమ్మక్కై చేతి బోరు పంపు తీసి, బోర్ పంపులో మోటర్ బిగించి హాస్పిటల్ నిర్మాణం మొత్తం పూర్తి చేశారు. గతంలో వేసిన చేతి బోర్ పంపును సదురు కాంట్రాక్టర్ కొత్త బోర్ వేసినట్టు బిల్లు తీసుకోవడం జరిగిందని వార్డు ప్రజలు స్థానిక 11వార్డు కౌన్సిలర్ కి సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్ వార్షిక ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు కోసం ప్రజల నుండి పన్నులు ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారని, మున్సిపల్ సిబ్బందికి పన్నులపై ఉన్న ఉత్సాహం ప్రజల ఆరోగ్యం పై లేకపాయే అని పుర ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వాలు మారిన అధికారుల అలసత్వం వీడటం లేదు.. మిట్టపల్లి శ్రీను పట్టణ సిపిఐ కార్యదర్శి**

రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన క్యాతనపల్లి మున్సిపాలిటీ రూపు రేఖలు మారడం లేదని, 30 వేల జనాభా కలిగిన క్యాతనపల్లి మున్సిపాలిటీలో 30 పడకల ప్రభుత్వ హాస్పిటల్ లేదని, స్థానికంగా వున్నా సింగరేణి ఏరియా హాస్పిటల్ కు వెళ్తే ప్రైవేట్ వ్యక్తులకు ప్రథమ చికిత్స కూడా చేయని పరిస్థితులు నెలకొన్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక ఎంఎల్ఏ చొరవ చూపి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హాస్పిటల్ నిర్మించి మెరుగైన వైద్యాన్ని అందించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీను కోరారు.

**ఆసుపత్రికి ప్రహరీ నిర్మించాలి.. గాజుల మణెమ్మ మహిళ సమాఖ్య పట్టణ సెక్రటరీ**

హాస్పిటల్ చుట్టూ ప్రహరి నిర్మించి హాస్పిటల్ కి వచ్చే పిల్లలకు, తల్లులకు అన్ని విధాల సదుపాయాలు కల్పించాలని, డిస్ట్రిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ప్రతి నెల హాస్పటల్ ను సందర్శించి మెరుగైన వైద్యం అందించాలని మహిళా సమాఖ్య పట్టణ సెక్రటరీ గాజుల మణెమ్మ డిమాండ్ చేశారు. ఇప్పటికైన పట్టణంలోని పల్లె దవాఖాన రూపు రేఖలు మార్చి ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# వీధి కుక్క నోట నవజాత శిశువు

ప్రజాపక్షం/ఎడపల్లి: తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. రెంజల్ మండల పరిధిలో ఓ నవజాత శిశువు మృతదేహం లభ్యమైంది. రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోర్గం గ్రామంలో రోడ్డుపై ఓ వీధి కుక్క తన నోటితో ఒక నవజాత శిశువు పట్టుకొని పరిగెడుతోంది. దీనిని గమనించిన స్థానికులు కుక్క ఏదో జంతువును నోట కరుచుకొని వెళ్తుందని భావించారు. అయితే ఆ తరువాత పరిశీలనగా చూడగా, అది నవజాత మగ శిశువు మృతదేహమని గుర్తించారు. వెంటనే ఆ కుక్కను తరిమి కొట్టి, శిశువు మృతదేహాన్ని అక్కడే ఉంచి పోలీసులకు సమాచారం అందించారు. వారు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఆ మృతదేహాన్ని పరిశీలించారు. రాత్రివేళ ఎవరో ఈ మృతదేహాన్ని ఇక్కడ పడవేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఆ మృతదేహం మగ శిశువుది కాగా, బొడ్డుతాడు కట్ చేయకుండా అలాగే ఉండటం విశేషం. దీంతో ఈ శిశువు డెలివరీ ఇంటిలోనే జరిగి ఉంటుందని తెలుస్తుంది. కేసు నమోదు చేసుకొన్న పోలీసులు ఘటన జరిగిన ప్రాంతంలోని వారిని విచారిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# అండర్-13 ఉమెన్స్ ఫుట్బాల్ టోర్నమెంట్

ప్రజాపక్షం/రామకృష్ణాపూర్: ఠాగూర్ స్టేడియంలో అస్మిత కేలో ఇండియా అండర్13 ఉమెన్స్ ఫుట్బాల్ లీగ్ 2024–2025 టోర్నమెంట్‌ను ఎంపి వంశీకృష్ణ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు క్రీడారంగంలో ఆసక్తి కనబరుస్తూ రాణించడం అభినందనీయమన్నారు. నేటి తరం యువతలలో ప్రతిభను గుర్తించి సరైన ప్రోత్సాహకం కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో మహిళా క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సింగరేణి ఏరియా జిఎం దేవేందర్, డివైజిఎం శ్యామ్ సుందరరావు, ఎంఆర్ఓ సతీష్ కుమార్, ఎసిపి రవికుమార్, చైర్ పర్సన్ జంగం కల, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, తెలంగాణ ఫుట్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఫాల్గుణ, కాంగ్రెస్ నాయకులు పల్లె రాజు, రాజయ్య, అబ్దుల్ అజీజ్, గాండ్ల సమ్మయ్య, క్రీడా నిర్వాహకులు పిఇటిలు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

# ఎరువు బస్తా మీదపడి పొలంలో యువరైతు మృతి



ప్రజాపక్షం/ఎడపల్లి: ప్రమాదవశాత్తు పొలంలో ఎరువుల బస్తా మీదపడి యువరైతు మృతి చెందిన ఘటన ఎడపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఎడపల్లి గ్రామానికి చెందిన పల్లికొండ రమేష్(32) వ్యవసాయం పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం ఉదయం ఎరువులు చల్లేందుకు పొలం వద్దకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఫోన్ చేసినా స్విచ్ఛాఫ్ వచ్చింది. ఈ క్రమంలో చుట్టు పక్కల పొలం వద్ద వెతుకుతుండగా రమేష్ తాను మోసుకెళ్తున్న ఎరువుల బస్తాతో ఒడ్డుపై నుంచి జారి పడటంతో ఎరువుల బస్తా మీద పడి ఫిట్స్ వచ్చి పొలంలో పడి ఉన్నాడు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన 108లో బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. రమేష్ పొలంలో పడ్డ సమయంలో మూర్ఛవచ్చి ఊపిరాడక ఉంటాడని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడి భార్య పల్లికొండ అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణా రెడ్డి తెలిపారు.

# చైనా మాంజా వాడరాదు



ప్రజాపక్షం/సిర్పూర్ టి : సంక్రాంతికి గాలి పటాలు ఎగురవేయడానికి కాటన్ దారాలను మాత్రమే వాడాలని సిర్పూర్ టి ఎస్ఐ ఇక్బాల్ హుస్సేన్ తెలియజేశారు. మండలంలో చైనా మాంజా అమ్మినా, నిల్వ చేసినా ఐదేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమాన, మనుషులు, పక్షులు జంతువులకు మాంజా వల్ల హాని కలిగితే 35 సం.ల జైలు శిక్ష, పదివేలు జరిమానా విధించడం జరుగుతుందని వ్యాపారం సముదాయాల ఆకస్మిక తనిఖీ చేసి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు సుబాన్ గౌరి, మోతిలాల్ లు తదితరులు పాలుగోన్నారు.

# ఇసుక మాఫియా బలప్రయోగం వెనక్కు తగ్గిన రెవెన్యూ సిబ్బంది

ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ : ఖానాపూర్ తర్లపడ్ రోడ్డులో రెంకొని వాగు ప్రాంతంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకపై తనిఖీ చేపట్టిన రెవెన్యూ అధికారులకు ఇసుక మాఫియా గుండాలు అడ్డుగా నిలిచారు.పోలీసులు సమయానికి రాకపోవడంతో రెవెన్యూ సిబ్బంది ప్రాణహానీ భయంతో వెనక్కు తగ్గిన వైనం రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) సిబ్బందితో కలిసి నిల్వ కేంద్రాన్ని తనిఖీ చేస్తుండగా, అక్కడా ఉన్న వ్యక్తులు అధికారులకు సహకరించడమే కా కుండా బెదిరింపులకు దిగారు.ఆర్ఐ సమాచారాన్ని ఎమ్మార్వోకు చేరవేసి,పోలీసుల సహాయం కోరినా,వారు ఆలస్యంగా స్పందించారు.ఈ పరిస్థితుల్లో రెవెన్యూ సిబ్బంది తక్షణంగా ప్రాంతం విడిచిపెట్టాల్సి వచ్చింది.తనిఖీలకు వచ్చిన అధికారులకు ఇసుక మాఫియా భయం ఏర్పడినప్పుడు,ఇలాంటి అక్రమ పనులకు అడ్డుకట్ట వేయ డం ఎలా సాధ్యమవుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎమ్మార్వో స్థాయిలోనే ఇసుక మాఫియాతో సంబంధాలున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇసుక మాఫియా పై చర్యలు తీసుకోవడానికి కఠిన చర్యలు అమలు చేస్తామని తెలిపారు.కానీ ఇప్పటి వరకు వారిపై అధికారులకు సమాచారం చేరవేయకపోవడం, తగిన చర్యలు చేపట్టకపోవడం అ నేక అనుమానాలకు తావిస్తోంది.అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇసుక మాఫియా ఉత్సాహం పెరుగుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం,సంబంధిత అధికారులు వెంటనే రంగంలోకిదిగి బాధ్యులను శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ప్రజాపక్షం/మంచిర్యాల : ప్రతి ఒక్కరు వాహనం నడిపే సమయంలో రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని దీని వల్ల వారికే కాకుండా ఇతరులకు కూడా రక్షణ నిలుస్తారని మంచిర్యాల మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రంజిత్ అన్నారు. గురువారం రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా నీల్వాయి అటవీ ప్రాంతం గ్రామంలో ఆటో డ్రైవర్లు, మోటార్ క్యాబ్ డ్రైవర్లు, ఓనర్లు దాదాపు 40 మందికి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా యువత లైసెన్స్ లేకుండా వాహనాలు నడుతున్నారని పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లడం, లైసెన్సులు లేని వారిని డ్రైవర్లుగా నియమించుకోవడం వల్ల ప్రమాదాల బారిన పడుతు పలువురికి ప్రాణనష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. లైసెన్స్ , ఇన్సూరెన్స్ , ఫిట్నెస్ లేకుండా తిరగడం వల్ల నష్టపరిహారం కూడా రాదని తెలిపారు. వాహనపత్రాలు సరిగ్గా ఉంచుకుని రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మణ్, నరేష్, మహేష్ పాల్గొన్నారు.

# మాస్క్ ధరించి వ్యాధుల నుండి రక్షణ పొందాలి



ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి : మాస్క్ ధరించి బ్యాక్టీరియాల ద్వారా వ్యాప్తి చెందే అనేక రకములైన వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్ తెలిపారు. హెచ్ఎంపివి వైరస్ వ్యాప్తి నియంత్రణపై ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, ఎపిడమాలజిస్ట్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా వల్ల ప్రమాదాలపై అవగాహన..



ప్రజాపక్షం/సారంగాపూర్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సారంగాపూర్ అటవీశాఖధికారి (డివైఆర్ఓ) నజీర్ ఖాన్ చైనా మాంజ వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైనా మాంజను నివారిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే అంశంపై ఆయన మాట్లాడారు.చైనా మాంజ వల్ల పక్షులు గాయపడడం,మరణించడం,అలాగే మనుషులకు ప్రమాదం కలగడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా,ఇది పర్యావరణానికి తీవ్రంగా హానికరమని, కచ్చితంగా చైనా మాంజ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు.చైనా మాంజ విక్రయాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, ఎఫ్.బి.ఓ.లు సుజాత,వెన్నెల,అలాగే విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులకు చైనా మాంజను ఉపయోగించకుండా సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన..

ప్రజాపక్షం/తానూర్ : రోడ్డు ప్రమాదాలపై వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ శ్యాముల్ కోరారు.రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర పెట్రోల్ పంపు వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు జాగ్రత్తలు పాటించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.వీటిని నివారించేందుకు వాహనదారులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించవలసిన అవసరం ఉందన్నారు.వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించొద్దన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వీటిసింగ్,సాయినాథ్,ఆకాష్,ప్రయాణికులు,గ్రామస్తులు,వాహనదారులు,పాల్గొన్నారు.

# టీజీఓఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి కలెక్టరేట్‌లో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఆవిష్కరించారు. అదేవిధంగా ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో గురువారం సాయంత్రం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్‌ను రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్‌ఠాకూర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్, ఎమ్మెల్యేలు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం చేస్తూ ఆదేశాలను పాటిస్తూ రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లాను ఉన్నత స్థానంలో నిలబెట్టాలని అధికారులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్, కార్యదర్శి లెంకల బ్రహ్మానందరెడ్డి, సహా అధ్యక్షులు కె.అలివేణి, కోశాధికారి కె.కరుణాకర్, ఉపాధ్యక్షులు వై.కుమార్, ఎండి.సాజిద్‌అలీ, ఎన్.అంజని, ఎం.కరుణాకర్, సంయుక్త కార్యదర్శులు జి.శ్రీనివాస్, ఎస్.మధు, జె.అనూష, ఆర్.అలేఖ్య, కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ జి.సురేష్, ప్రచార కార్యదర్శి సిహెచ్.శ్రీకాంత్, కార్యాలయ కార్యదర్శి టి.శంకర్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శి ఆర్.తిరుమల్, క్రీడల కార్యదర్శి జి.మధుబాబు, కార్యవర్గసభ్యులు జి.గంగ ప్రణవ్, కె.సతీష్, వి.రాఘవేంద్రచారి, సి.సింధూరిలు పాల్గొన్నారు.

## ‘ఖని’ దేవాలయాల్లో ఎమ్మెల్యే పూజలు



**ప్రజాపక్షం/గోదావరిఖని:** గోదావరిఖనిలోని శ్రీకోదండ రామాలయం, శ్రీఅయ్యప్పస్వామి, శివాలయాల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్‌ఠాకూర్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. రామగుండం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, అన్ని ప్రాంతాల్లో ప్రజలకు సౌకర్యాలు కల్పించడానికి తగిన పెట్టుబడులు అందేలా, ప్రభుత్వ పెద్దల సహకారాన్ని ఇచ్చేలా ఆ భగవంతున్ని ఆశీర్వచనాలు కోరినట్లు ఎమ్మెల్యే చెప్పారు. పూజారులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. భక్తులకు నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలను ఎమ్మెల్యే తెలిపారు.

## ఇందిరమ్మ రాజ్యామా..? ఎమర్జెన్సీ పాలనా..?

**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్‌కు నాలుగు రోజుల్లో నీరు విడుదల చేయాలంటూ చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గురువారం ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రైతులు నారు మళ్లు సగానికి ఎండిపోయారని పూర్తిగా ఎండకముందే త్వరగా నారాయణపూర్ రిజర్వాయర్‌లోకి నీరు విడుదల చేసి పంటలకుసాగు నీరును అందజేసి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల పక్షాన రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ తరుపున దర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అలాగే కేటిఆర్‌పైన ఎన్ని అక్రమ కేసులు పెట్టిన మేము చట్టపరంగా ఎదుర్కొని న్యాయంగా బయటకు వస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమ కేసులను, మోసాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు భరోసా 15వేలు ఇస్తామని అలాగే ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తానని మోసం చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసే వరకు ప్రజల తరుపున నిలబడి కొట్లాడుతామని తెలిపారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బాలగౌడ్, మాజీ సర్పంచులు మహిపాల్ రావు, నవీన్ రావు, విజేందర్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-4 వద్ద ఆటవీ క్షేత్రాన్ని పరిశీలించిన కన్జర్వేటర్



**ప్రజాపక్షం/గోదావరిఖని:** సింగరేణి రామగుండం ఏరియా1లోని మేడిపల్లి ఓసీపీ4 వద్ద సంస్థ పెంచుతున్న ఆటవీ క్షేత్రాన్ని అటవీశాఖ కాళేశ్వరం సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ బి.ప్రభాకర్ గురువారం పరిశీలించారు. ఉపరితల గని వద్ద సీఎ ల్యాండ్ కింద 650 హెక్టార్ల విస్తీర్ణంలో పెంచుతున్న అడవిని, మ్యాపులను పరిశీలించారు. ఉపరితల గని వ్యూ పాయింట్ వద్ద నుంచి క్వారీ ఓవర్ బర్డెన్ డంపులపైన పెంచిన చెట్లను చూశారు. అదేవిధంగా కొత్తగూడెంలో వి.కె. ఒసిపి ప్రాజెక్టు కోసం స్థానిక మేడిపల్లి ఉపరితల గని వద్ద ప్రతిపాదించిన ఫారెస్టు ల్యాండ్‌ను కూడ పరిశీలించారు. మేడిపల్లి గని వద్ద విస్తారంగా అడవిని పెంచి ఏవిధంగా అభివృద్ధి చేయాలో అధికారులకు వివరించారు. ముందుగా కన్జర్వేటర్‌కు ఆర్జీ1 జీఎం డి.లలిత్ కుమార్, అటవీశాఖ పెద్దపల్లి జిల్లా ఫారెస్టు అధికారి సిహెచ్.శివయ్యలు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం గోపాల్‌సింగ్, ఎస్టేట్ డీజీఎం కుమారస్వామి, ఏరియా ఎన్విరాన్‌మెంటు అధికారి అంజనేయప్రసాద్, ఫారెస్టు అధికారి కర్ణ, ఎస్టేట్ మేనేజర్ సాంబశివరావు, మేనేజర్ మల్లిఖార్జున్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ కాలుష్యం నుంచి కాపాడండి!



**ప్రజాపక్షం/గోదావరిఖని:** ఎన్టీపీసీ భూనిర్వాసిత గ్రామమైన అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామ పంచాయతీ న్యూమొఘల్‌పహాడ్ గ్రామంలో బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన రైతులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, తమ భూముల్లో ఎన్టీపీసీ కొత్తగా ఏర్పాటు చేయనున్న బూడిద చెరువుల కాలుష్యం నుంచి తమను కాపాడాలని ఆ గ్రామ రైతులు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను కోరారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్టీపీసీ విద్యుత్తు ప్లాంట్ల కోసం గతంలో సేకరించిన భూములకు సరైన నష్టపరిహారం ఇవ్వలేదని, నిర్వాసితులకు ఉపాధి కల్పించలేదన్నారు. ప్రస్తుత బూడిద చెరువుల వల్ల ఇప్పటికే గ్రామంలో జీవించలేని పరిస్థితి నెలకొందన్నారు. తాజాగా కొత్త ప్లాంట్ల కోసం తమ భూములు ఇస్తే తాము ఉపాధి కోల్పోవడంతోపాటు ఇక్కడి అడవి, రహదారులు కనుమరుగు అవుతాయన్నారు. గ్రామస్థులు చిలుక ప్రసాద్, ఉప్పులేటి హన్మంతు, వంగపల్లి నరసయ్య, దుబాసి నరసయ్య, చిలుక రవి, చిలుక పోచయ్యలు పాల్గొన్నారు.

## ఫోరం ప్రచార కార్యదర్శి శ్రీనివాస్ సైకిల్ యాత్ర



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** తెలంగాణ ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన ఉద్యమకారులను గుర్తించిఆరు గ్యారంటీల్లో తెలంగాణ ఉద్యమకారుల అంశం చేర్చి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టియూఎఫ్ నాయకులు అన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రజా ప్రభుత్వానికి శక్తిని అందించాలని ప్రచార కార్యదర్శి కుడిది శ్రీనివాస పటేల్ 41 రోజుల అయ్యప్ప దీక్షలో 41దేవాలయాల దర్శనం సైకిల్ యాత్ర ద్వారా కార్యక్రమం చేపట్టారు. ఈ యాత్ర ఇల్లందకుంట మండలం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయానికి చేరుకుంది. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు ఉకంటి మల్లాచారి ఇల్లందకుంట మండల అధ్యక్షులు రాజబాబు పాల్గొని శ్రీనివాస్ కి పూల దండలతో సత్కరించి శాలువాతో సన్మానం చేశారు. ఈ యాత్ర విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఉద్యమకారుల హామీలు ప్రభుత్వం నెరవేర్చేందుకు సానుకూలంగా ఉందని త్వరగా నిర్ణయం తీసుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు ఉకంటి మల్లాచారి, ఇల్లందకుంట మండల అధ్యక్షులు రాజబాబు, రాజీరు నాయకులు కారింగుల రాజేందర్, గైకోటి రాజు, కుమారస్వామి, బుడిగె శ్రీకాంత్, బిజిగిరి శ్రీకాంత్, అరుణ్ రెడ్డి, వెంకటేష్, రాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కోతుల ఆకలి తీర్చిన మాజీ జెడ్పిటిసి

**ప్రజాపక్షం/ముత్తారం:** ఆకలితో అలమటిస్తున్న కోతులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు అరటి పండ్లతో పాటు ఆహారాన్ని అందించి తమ సేవాగుణాన్ని చాటారు. ముత్తారం మండలంలోని అటవీ ప్రాంతంలో కోతుల మందలుగా ఉంటాయి. వాటి ఆకలి తీర్చేందుకు జగన్ మోహన్ రావు సంకల్పించారు. గురువారం తన వాహనంలో అటువైపు వెళుతున్న వారు వాహనాన్ని ఆపి వానరాలకు అరటి పండ్లు ఆహారంగా అందించారు. వానరాలు పట్ల ప్రదర్శించిన ఔదార్యానికి జనం నీరాజనం పడుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై రీ సర్వే..?

**ప్రజాపక్షం/ముత్తారం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిజమైన నిరుపేదలకు అందే విధంగా ఉండాలని ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులకు ఆదేశాలు ఇవ్వగా అందుకు అధికారులు ప్రతి గ్రామానికి వెళ్లి గతంలో చేసిన సర్వే ఎంతవరకు నిజం అనే దానిపై మళ్లీ గ్రామాలలో ఎంపీడీవో సురేష్ ఆధ్వర్యంలో రీ సర్వే చేస్తున్నట్లు తెలిసింది.? ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్, ముత్తారం, పారుపల్లి గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో ఎంపీడీవో సురేష్ గ్రామపంచాయతీ కార్యదర్శులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి రీ సర్వే చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మరోసారి ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయడం జరుగుతుందనే పలు గ్రామాల్లోని నాయకులు, లబ్ధిదారులు చర్చించుకుంటున్నారు.

## అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/మంథని:** మంథని మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్‌కమిటి ముందు సర్వే నంబర్ 1013లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలని మేడగోని శ్రీనివాస్‌గైడ్ మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ అక్రమ కట్టడంపై హైకోర్టు రిట్ పిటిషన్ ఉత్తర్వులు ఇచ్చారని, ఈ ఉత్తర్వులను గౌరవించకుండా అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఫిర్యాదుపై రెండో అంతస్తు పై, సెట్ బ్యాక్ కు గాని ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా హైకోర్టు సూచనల మేరకు అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## నిలిచిన సర్వే

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండలంలోని కొత్తగట్టు గ్రామ శివారులో గ్రానైట్ క్వారీ హద్దులు కోసం గురువారం చేపట్టిన సర్వే సమీప రైతు అభ్యంతరం చెప్పడంతో సర్వే నిలిచిపోయింది. మండలంలోని కొత్తగట్టు గ్రామ శివారులోని మత్స్యగిరింద్ర స్వామి ఆలయ సమీపంలో గ్రానైట్ క్వారీ కోసం 18 ఏళ్ల క్రితం ఓ వ్యాపారి 10 ఎకరాల పై చిలుకు భూమి కొనుగోలు చేశాడు. క్వారీలోకి వెళ్లెందుకు సమీపంలోని మాడ కిషన్ రెడ్డికి చెందిన 168 సర్వే నెంబర్‌లో 14 గుంటల భూమిని గ్రానైట్ వ్యాపారికి రద్దుబదులుగా అందించగా సదర్ గ్రానైట్ వ్యాపారి 160 సర్వే నెంబర్లో 1.30 గుంటల భూమిని రద్దు బదులు కింద కిషన్ రెడ్డి అనే రైతుకు గ్రానైట్ వారి వ్యాపారి శివకుమార్ నోటరి చేసిన కాగితాలు రైతు వద్ద ఉన్నాయి.సర్వే చేపట్టడంతో వెలుగులోకి వచ్చింది. దీంతో కిషన్ రెడ్డి కుమారుడు మాడ చొక్కారెడ్డి 160 సర్వే నెంబర్‌లో సర్వే చేయవద్దని అభ్యంతరం చెప్పడంతో సర్వేయర్ రాజేంద్ర ప్రసాద్ సర్వే నిలిపివేసి వెనుదిరిగి వెళ్లిపోయాడు.

## మొన్న గురుకులం నిన్న జెడ్పిహెచ్‌ఎస్

**ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి:** మొన్న గురుకుల వసతి గృహంలో 29 మంది విద్యార్థినిలు ఫుడ్ పాయిజన్ అస్వస్థతకు గురి అయిన రోజు గడవకముందే నిన్న రాత్రి ఎల్‌ఎండి కాలనీలోని జెడ్పిహెచ్‌ఎస్ గురుకుల వసతి గృహంలో నలుగురు విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి అస్వస్థతకు గురి అయి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కానీ ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు. ఎలా జరిగిందని ప్రశ్నించడానికి విద్యార్థుల దగ్గరికి వెళితే వారి దగ్గరికి వెళ్లకుండా పోలీసులు జూలుం చూపిస్తున్నారు. ప్రభుత్వం పిల్లలపై కపట ప్రేమ చూపిస్తూ అధికారులు వచ్చి హంగామా చేసి వెళ్తున్నారు. ఇప్పటికైన ప్రభుత్వ అధికారులు కళ్లు తెరిచి కాంట్రాక్టర్లను మందలించి తాజా కూరగాయలను ఇవ్వాలని లేని పక్షంలో కాంట్రాక్టు రద్దు చేస్తామని వారిని హెచ్చరిస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ప్రభుత్వ అధికారులను కోరారు.

## సింగరేణి అధికారుల పై సి అండ్ ఎండికి ఫిర్యాదు చేస్తాం

**ప్రజాపక్షం/రామగిరి:** సింగరేణి కంపెనీలో ఆర్.జి 3 పనిచేస్తున్న అధికారులు సర్వే అధికారి డి వై జి ఎం మరియు ఫైనాన్స్ డివైజియం బిల్లులు కాకుండా ఇబ్బందులకు గురి చేసుకున్నారని వీరుపై సింగరేణి సీ అండ్ ఎండి బలరాం నాయక్ ఫిర్యాదు చేయడం జరుగుతుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ పటేల్ అన్నారు.కాంట్రాక్టర్ అతని చాంబర్ లోకి పోయి బతిమిలాడిన కాంట్రాక్ట్ కార్మికుల పిల్లలకు పండుగలు వస్తున్నాయి సార్ దయచేసి బిల్లు తయారు చేయండి అంటే నా ఇష్టం వచ్చినప్పుడు చేస్తే నువ్వు వచ్చి అడగద్దు అని నిర్లక్ష్యంగామాట్లాడుతున్నారని సర్వే అధికారి ఆర్జి 3 డివైజియం తన ఇంటికి సొంతనికి లేబర్ మాస్టర్లు వాడుకొని డబ్బులు ఇవ్వమంటే నేను ఇవ్వను అని అంటున్నాడని ఈ ఇద్దరి అధికారుల పైన పై అధికారులకు చెప్పిన వినని పరిస్థితి నెలకొందని కావున వీరుపై విజిలెన్స్ డిపార్ట్మెంట్ మరియు సిఎన్ఎండి కి,డైరెక్టర్ (పా)కు ఫిర్యాదు చేస్తా మనీ శ్రీనివాస్ అన్నారు.

## జెన్‌కో క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/రామగుండం:** రామగుండం పట్టణంలోని జెన్‌కో బిథర్మల్ విద్యుత్తు కేంద్రం పరిపాలన కార్యాలయంలో తెలంగాణ ఎలక్ట్రిసిటి ఒ.సి. ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సరం 2025 డైరీ, క్యాలెండర్‌లను ఎస్ఈ విజేందర్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఈ సివిల్ సూర్యనారాయణరెడ్డి, డీఈ టెక్నికల్ బాలకృష్ణ, డీఈ ఒఅండ్ఎం శ్రీనివాసరావు, డీఈ ఈఎం శంకరయ్య, పీవో ఇస్మాయిల్, ఏవో అనిత, అసోసియేషన్ స్థానిక శాఖ అధ్యక్షులు టి.కృష్ణమూర్తి, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, రామ్‌కిషోర్, జేఏవో సరిత, గాయత్రి, సరోజన, మల్లారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుంత పూడ్చి రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట!

**ప్రజాపక్షం/రామగుండం:** రామగుండం పట్టణంలోని అంబేద్కర్‌చౌక్ వద్ద ప్రధాన రహదారిపై పెద్ద గుంత ఏర్పడింది. ఈ దారి గుండా వెళ్లే ద్విచక్ర వాహనదారులు గుంత కారణంగా రోడ్డు ప్రమాదాల బారినపడ్తున్నారు. స్థానికులు ఈ ఇబ్బంది గురించి చెప్పడంతో పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన దారంగుల కుమార్ శ్రమదానం చేసేందుకు ముందుకు వచ్చారు. గురువారం తన సొంత డబ్బుతో సిమెంటు, కంకర, ఇసుక తెప్పించి గుంతను తానే స్వయంగా పూడ్చివేశారు. శ్రమదానంతో రోడ్డు ప్రమాదాలు జరగకుండా గుంత పూడ్చివేత చేపట్టిన కుమార్‌ను స్థానిక నాయకులు కె.గంగప్రసాద్, రాజు, సమ్మయ్య, గాలంకి ప్రసాద్, వాహనదారులు అభినందించారు.

## డైరీ, క్యాలండర్ ఆవిష్కరించిన కలెక్టర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** ఎల్ఐసి డైరీ, క్యాలండర్ లను గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆవిష్కరించారు. ఎల్ఐసి ఏజెంట్ పోసాని శ్రీనివాస్ యాదవ్ ఆద్వర్యంలో ముద్రించిన డైరీలు, క్యాలండర్లను జిల్లా కలెక్టరేట్ లో విడుదల చేసి పంపిణీ చేశారు. భీమా రంగంలో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పోసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎల్ఐసి భీమా సంస్థ ఎందరికో ఉపాధి అవకాశాలు కల్పించిందని అభిప్రాయపడ్డారు. పాలసీదారులకు ఎల్ఐసి మెరుగైన సేవలు అందిస్తోందని అన్నారు.



## కమాన్ పూర్ మండల బిజెపి అధ్యక్షుడిగా కొయ్యడ సతీష్ యాదవ్

**ప్రజాపక్షం /రామగిరి:** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన కొయ్యడ సతీష్ యాదవ్ ను కమాన్ పూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కోయడ సతీష్ యాదవ్ మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి మండలంలో బిజెపి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియమకానికి సహకరించిన కమాన్ పూర్ మండల బిజెపి నాయకులు మచ్చ గిరి రాము, జంగాపల్లి అజయ్, మట్ట శంకర్, మల్లారపు అరుణ్ కుమార్, బర్ల సదయ్య, మట్ట మల్లేష్ లతోపాటు బిజెపి కార్యకర్తలకు , నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



## మరో ఆరు ఎంపీటీసీ స్థానాలు పెంచాలని వినతి



**ప్రజాపక్షం/రామగిరి:** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో ప్రస్తుతం ఉన్న ఏడు ఎంపీటీసీ స్థానాలకు తోడుగా అదనంగా మరో ఆరు ఎంపీటీసీ స్థానాలను పెంచాలని కోరుతూ ఎంపీడీవో లలితకు గురువారం మండల బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు .పరిపాలన సౌలభ్యం రిత్యా పెరిగిన జనాభా, ఓటర్ల సంఖ్య నేపథ్యంలో కమాన్ పూర్ మండలంలో ఎంపీటీసీ స్థానాలను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.కమాన్ పూర్, సిద్దిపల్లె గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం ఉన్న రెండు ఎంపీటీసీ స్థానాలకు అదనంగా మరో రెండు ఎంపీటీసీ స్థానాలు పెంచాలి. జూలపల్లి గ్రామ పంచాయతీలో గల రెండు ఎంపీటీసీ స్థానాలకు మరో ఎంపీటీసీ స్థానం అదనంగా పెంచాలి. మూడు గ్రామ పంచాయతీలైన గుండారం, పేరపల్లి, గొల్లపల్లిలకు ఒక్కటే ఎంపీటీసీ స్థానం ఉందని, ఇందులో గుండారం గ్రామ పంచాయతీలోని గుండారం, రాజాపూర్ గ్రామాలకు ఎంపీటీసీ స్థానం పరిమితం చేసి పేరపల్లి, గొల్లపల్లి రెండు గ్రామ పంచాయతీలకు కలిపి ప్రత్యేకంగా మరో ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలి. అలాగే రొంపకుంటలో ప్రస్తుతం ఉన్న ఒక్క ఎంపీటీసీ స్థానానికి అదనంగా మరో ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలి. పెంచికల్ పేట్, నాగారం రెండు గ్రామ పంచాయతీలకు కలిపి ఉన్న ఒక్కటే ఎంపీటీసీ స్థానం ఉండగా ఇందులో ప్రస్తుతం ఉన్న ఎంపీటీసీ స్థానాన్ని పెంచికల్ పేట్ కు పరిమితం చేసి నాగారం గ్రామ పంచాయతీలోని నాగారం, లింగాల, రేపల్లె వాడ, శాలపల్లెలకు ప్రత్యేకంగా మరో ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ వినతి పత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, ఏ. ఎం. సీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు, జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, నాయకులు తోడేటి రాజీర్, ఎలాబోయిన రామ్మూర్తి, తోట రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.

## ఎస్‌టియు మండల శాఖ అధ్యక్షురాలిగా సాయిదివ్య



**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి మండల శాఖ స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్‌టియూ) అధ్యక్షురాలిగా సాయిదివ్య ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎస్టీయూ మండల శాఖ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా సాయి దివ్య, ప్రధాన కార్యదర్శిగా పతంగి మహేష్, అసోసియేట్ అధ్యక్షులుగా నూనావత్ రాజేష్, ఉపాధ్యాక్షులుగా బొమ్మెల్ల ప్రీతి, పత్రి ఆంజనేయులు, ఆర్థిక కార్యదర్శిగా గంగారాజం, అదనపు కార్యదర్శి ఎదుల మహేష్, జిల్లా కౌన్సిలర్లు శీలం నర్సయ్య, సంగి శంకర్‌లు ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ తెలిపారు.

## అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలి...



**ప్రజాపక్షం/మంథని:** మంథని మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్‌కమిటి ముందు సర్వే నంబర్ 1013లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలని మేడగోని శ్రీనివాస్ గైడ్ మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ అక్రమ కట్టడంపై హైకోర్టు రిట్ పిటిషన్ ఉత్తర్వులు ఇచ్చారని, ఈ ఉత్తర్వులను గౌరవించకుండా అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమ నిర్మాణంపై హైకోర్టు ఇచ్చిన తీర్పును మున్సిపల్ అధికారులు అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. తన ఫిర్యాదుపై రెండో అంతస్తు పై, సెట్ బ్యాక్ కు గాని ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా హైకోర్టు సూచనల మేరకు అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఏకాగ్రతతో చదివితే విజయం తథ్యం..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలను ఆశించవచ్చని ఇంటర్మీడియట్ బోర్డ్ అబ్జర్వర్ వసుంధరదేవి తెలిపారు.గురువారం ఇంటర్ కళాశాలను సందర్శించారు.రికార్డులను పరిశీలించారు.విద్యార్థులతో ముఖాముఖీగా మాట్లాడారు.ఈ సంవత్సరం మంచి పలితాలను తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఇష్టపడి చదవాలని ఏకాగ్రతతో మంచి పలితాలను చూడవచ్చునని చెప్పారు.ప్రణాళిక ప్రకారం చదువుకుంటు ఉంటే ఏదైన సాధ్యమని అన్నారు.విద్యార్థుల నైపుణ్యతను అధికారిని తెలుసుకున్నారు.అనంతరం అధికారి చేతుల మీదుగా విద్యార్థులకు అల్పాహారాన్ని అందించారు.కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ వాసరవేణి పర్శరాములు,క్యాతం సత్యనారయణ,మాదాసు చంద్రమౌళి,విష్ణు,భూమక్క,కవిత,గౌతమి,ప్రవళిక,విమల్‌కుమార్,తాజొద్దిన్,సుల్తాన్ పాల్గొన్నారు.

## ప్రైమరీ విద్యార్థుల ముందస్తు సంక్రాంతి సంబరాలు

**ప్రజా పక్షం/పెద్దపల్లి టౌన్:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్ లో ఈ రోజు ప్రైమరీ విద్యార్థులు సంక్రాంతి పండగను పురస్కరించుకుని ముందస్తు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ రజనీ దేవి దంపతులు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ అంతరించిపోతున్న మన తెలుగు పండగలు, వాటికి సంబంధించిన సంప్రదాయాలు నేటి తరం పిల్లలకు కూడా తెలియపరచి మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. అందుకనే మా పాఠశాలలో సందర్భానుసారం ప్రతీ పండగ ను నిర్వహిస్తూ, వాటి యొక్క విశిష్టతను, వాటిని నిర్వహించుకునే విధానాన్ని విద్యార్థులకు వివరిస్తూ, వారిలో మన సంప్రదాయాల పట్ల అవగాహన ఏర్పరచే క్రమంలో ఈ రోజు ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించినట్లు తెలిపి, భోగి పండగ, సంక్రాంతి, కనుమ పండగల విశిష్టతను చక్కగా వివరించి, అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు మరియు హరిదాసు, గోదాదేవి, గంగిరెద్దుల వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన భోగి మంటల చుట్టూ విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయినీల బృందం పాటలకు అనుగుణంగా నృత్యం చేయడం అందరినీ ఆకర్షించింది. కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ కూడా పిల్లలలో కలిసి నృత్యం చేసి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ మండల బిజెపి అధ్యక్షుడిగా కొయ్యడ సతీష్ యాదవ్

**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన కొయ్యడ సతీష్ యాదవ్ ను కమాన్ పూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కోయడ సతీష్ యాదవ్ మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి మండలంలో బిజెపి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియమకానికి సహకరించిన కమాన్ పూర్ మండల బిజెపి నాయకులు మచ్చ గిరి రాము, జంగాపల్లి అజయ్, మట్ట శంకర్, మల్లారపు అరుణ్ కుమార్, బర్ల సదయ్య, మట్ట మల్లేష్ లతోపాటు బిజెపి కార్యకర్తలకు , నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## అంజన్న విగ్రహం ఏర్పాటు పనుల పరిశీలన

**ప్రజాపక్షం/రామగుండం:** రామగుండం పట్టణంలోని శ్రీరామ పాద క్షేత్రమైన రామునిగుండాల కొండపై నూతనంగా నిర్మిస్తున్న 150 అడుగుల శ్రీపంచముఖ అంజనేయస్వామి విగ్రహం ఏర్పాటుకు సంబంధించి నిర్మాణ పనులను రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గురువారం పరిశీలించారు. ఆయన తన సతిమణీ మనాలి ఠాకూర్‌తో కలిసి స్వయంభూగా వెలిసిన అంజనేయ స్వామికి పూజలు చేశారు. పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీటి బాలరాజు, కార్పొరేటర్ మహంకాళి స్వామి తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## పారిపోయిన బాలున్ని పట్టుకున్న పోలీస్ సిబ్బంది..

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని బుధవారం రోజు రాత్రి బైంసాబస్ స్టాండు లో తిరుగుతున్న 13 ఏళ్ల బాలున్ని(అజయ్) అక్కడే రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న పోలీస్ సిబ్బంది అరాతీయగా అతను మాటేగం గ్రామానికి చెందిన బాలునిగా గుర్తించిగా తను ఇంట్లో నుంచి పారిపోతున్నను అని తెలియజేయడంతో వెంటనే అతని కుంటుంబానికి తెలియజేసారు.అనంతరం ఆ బాలున్ని మాటేగం లోని తన తల్లి తండ్రులకు అప్పగించడం జరింగింది.బాలుడి కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి..



**ప్రజాపక్షం/దిల్వార్పూర్ :** దిలావర్పూర్ మండలంలోని సాంగ్వి గ్రామానికి చెందిన పంతులు భూమన్న(69) విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు ఎస్సై సందీప్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భూమన్న మాయాపూర్ గ్రామ శివారులోని తమ పంట పొలాలకు నీరు పెట్టేందుకు బుధవారం రాత్రి 8 గంటలకు వెళ్లాడు.బోరు మోటర్ స్టార్ట్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ వెల్లడించారు.మృతుడి భార్య అడెల్ల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

## కాకతీయుల కాలంనాటి ప్రాచీన విగ్రహం లభ్యం..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండలంలోని రాజురా బావాపూర్ గ్రామానికి సమీప ప్రాంతంలో అత్యంత అరుదైన ప్రాచీన గణపతి విగ్రహని కనుగొన్న ప్రముఖ చరిత్ర పరిశోధకుడు కరిపి రాజ్ కుమార్ నిర్మల్ జిల్లా కేంద్రానికి 34 కిలోమీటర్ల దూరంలో ఉన్న బావాపుర్ ఆర్ గ్రామ పరిసర అడవి ప్రాంతంలో ఈ విగ్రహం లభ్యమైనదని,ఈ విగ్రహం కాకతీయ కాలానికి చెందిందని లలితహసనం,నాలుగు భుజాలు గల చత్రముకుడిగా,చేతిలో అంకుశం,గొడ్డలి ఉండ్రాళ్ళు కలిగి ఉందని.అదేవిధంగా ఉదరం పై నాగ బంధం,కరండ,మకుటం,హారం కంకకార్యాలు,ఉన్నాయని తెలిపారు.ఇది కాకతీయులు పాలించిన ప్రాంతం కాబట్టి ఇలాంటి ప్రాచీన విగ్రహాలు కట్టడాలు చాలా ఉన్నాయని వాటిని ఆర్కియాలజీ శాఖా వారు వెలికి తీసి నేటి తరానికి,వాటి గురించి వివరంగా తెలియజేయాలని అన్నారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/బైంసా :** ముధోల్ సమీపంలో ఆటో బోల్తా పడి పదిమంది గాయపడడంతో బాధితులంతా బైంసా ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుందడం తో వారిని ఎమ్మెల్యే రామారావు పటేల్ పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని ఆరోగ్య విషయమై వాకబు చేశారు.మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన డాక్టర్లకు సూచించారు.అయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# జాతీయ స్థాయికి మంచిర్యాల విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/మంచిర్యాల :** మంచిర్యాల జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఆనందంగా ఉందని, జాతీయ స్థాయి క్రీడల్లో విద్యార్థులు రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి ఎస్. మధుబాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ఎస్వికెఎం పాఠశాలలో 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన, రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు నిర్వహించబడ్డాయని, గురువారం ముగింపు సమావేశంలో ఫలితాలను ప్రకటించడం జరిగిందని తెలపారు. రాష్ట్ర విద్యాశాఖ, ఎన్సిఇఆర్టి ఆధ్వర్యంలో నిర్వహించబడ్డ ఈ పోటీలలో 33 జిల్లాల నుండి అనేక ప్రయోగాలతో విద్యార్థులు పాల్గొన్నారని, ఇన్స్పైర్ విభాగంలో మంచిర్యాల జిల్లా కొటపల్లి మండలం అన్నారం గ్రామానికి చెందిన జడ్పిహెచ్ఎస్ విద్యార్థి శ్రావణ్ కుమార్ జాతీయ స్థాయి కి ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన ట్రాన్స్ పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో డివిఎం ఓరియంట్ జ్ఞాన పాఠశాల దేవాపూర్కు చెందిన వై. సాయి శోభిత్ ఎంపికయ్యారని అన్నారు. మంచిర్యాల జిల్లా నుండి జాతీయస్థాయికి ఎంపికైన ఇద్దరు విద్యార్థులను, వారి గైడు ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి ఎస్ మధుబాబు ఈ సందర్భంగా విద్యార్థులు అభినందించారు.

# పీఎఫ్ కటాఫ్ తేదీ ఎత్తివేత ఎప్పుడు..?

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లాలో బీడి కార్మికులు పీఎఫ్ కటాఫ్ తేదీ వల్ల జీవన భృతి(పింఛన్) పొందలేక పోతున్నారు.అనేక సంవత్సరాలుగా బీడీల తయారీపైనే ఆధారపడి జీవిస్తున్న కార్మికులు జీవన చరమాంకంలో ఎలాంటి ఆర్థిక భరోసా లేక దుర్భర జీవితం గడుపు తున్నారు. చివరకు ఎలాంటి ఆసరా లేకుండానేకన్ను మూస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి వేలాది మంది బీడి కార్మికుల పాలిట శాపంగా మారుతోంది.2014 ఫిబ్రవరి 28 వరకు ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) ఖాతాలో నమోదు అయినవారికి మాత్రమే ప్రస్తుతం జీవన భృతి పింఛన్లు అందుతున్నాయి.కటాఫ్ తేదీ తర్వాత పీఎఫ్ కార్డు వచ్చినా ప్రభుత్వం పింఛన్ పరిగణలోకి తీసుకోవడం లేదు. ఎత్తివేత పై యూటర్న్ 2022 ఆగస్టులో పీఎఫ్ కటాఫ్ తేదీని ఎత్తివేస్తున్నట్టు ప్రకటించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ తర్వాత యూటర్న్ తీసుకున్నది.ఇక బీడీ పింఛన్లు పెంచేది లేదని చేతులెత్తేసింది.గత ప్రభుత్వం ఈ కటాఫ్ తేదీని ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నది.పీఎఫ్ నెంబర్ ఉంటే చాలు అందరికి జీవన భృతి లభిస్తుందని గొప్పగా చెప్పింది.ఈమేరకు జీవో కూడా జారీ చేసింది.దీనితో బీడీ కార్మికులు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకున్నారు.1850 ఏళ్ల వయసువారు 1.5 లక్షల లోపు ఆదాయం కలిగి,ఆధార్,ఓటరు గుర్తింపు కార్డు,బ్యాంకు ఖాతా,రేషన్ కార్డు,ఈపీఎఫ్ అర్హత ధృవీకరణ పత్రం,ఆన్ లైన్ స్టేట్మెంట్,పాస్ పోర్టు సైజు ఫోటోతో ఎంపీడీవో,మున్సిపల్ కార్యాలయాల్లో అందజే శారు.కానీ వారికి ఇప్పటి వరకు పింఛన్ మంజూ రు కాలేదు.ఇవన్నీ ఇప్పుడు జిల్లాల వారీగా కలెక్టర్ల వద్ద ఉన్నాయి.వీటిపై సర్కార్ యూటర్న్ తీసుకోవడంతో కలెక్టర్లు కూడా ఏమీ చేయలేకపోయారు.దీంతో జీవనభృతి కోసం పెట్టుకున్న దరఖాస్తులకు మోక్షం లేకుండా పోయింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా ఎత్తి వేయకపోవడంతో జిల్లాలో వేలాది మంది బీడి కార్మికులు జీవన భృతి ఆసరా పింఛన్కు అర్హులైనప్పటికీ పొందలేక పోతున్నారు.నిర్మల్ జిల్లాలో లక్ష మందికిపైగా బీడి పరిశ్రమ సంక్షోభంలో కూరకు పోవడంతో పదేళ్ల కాలంలో చాలా బీడి ఫ్యాక్టరీలు మూత పడ్డాయి.ఒకప్పుడు జిల్లాలో 20కి పైగా బీడీ ఫ్యాక్టరీలు ఉండేవి.కానీ ఇప్పుడు వాటి సంఖ్య పదికి తగ్గిపో యింది.బీడీ ఫ్యాక్టరీల యజమానులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న తమ బ్రాంచీల్లో కొన్నిటిని మూసివేయడంతో అనేక దశాబ్దాలుగా బీడీల తయారీపై ఆధారపడి జీవిస్తున్న బీడీ కార్మికుల సంఖ్య కూడా క్రమంగా తగ్గుతూ వస్తోంది.గతంలో ఆందోళనలు పీఎఫ్ కటాఫ్ తేదీ ఎత్తివేయాలని కోరుతూ పలు వామపక్ష కార్మిక సంఘాల నాయకత్వంలో గతంలో అనేక సార్లు బీడీ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు.పీఎఫ్ జీవన భృతి కోసం దరఖాస్తు చేసుకున్నవారు ఇప్పటికీ సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు. ఇప్పటికైె నా పీఎఫ్ కటాఫ్ తేదీని ఎత్తివేసి బీడీలు చుట్టేవారితో పాటుగా ఇతర కార్మికులకు పింఛన్ మంజూరీ చేయాలని, జీవన భృతి కింద నెలకురూ 2016 అందజేయాలని,బీడిల తయారీ కూలీ రేటు పెంచాలని, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇళ్ల నిర్మాణానికి రాయితీ ఇవ్వాలని, గతంలో మాదిరిగా ప్రభుత్వం సంక్షే మ నిధిని పునరుద్ధ రించాలని,తమ పిల్లలను ఉపకార వేత నాలు మంజూరు చేయాలని ఈఎస్ఐ కార్మిక ఆస్పత్రి ద్వా రా వైద్య సేవలందించాలని బీడీ కార్మికులు కోరుతున్నారు.

## కుంటాల జర్నలిస్టుల టియుడబ్ల్యూజే(ఐజేయు) సభ్యత్వ నమోదు



**ప్రజాపక్షం/కుంటాల :** మండల కేంద్రంలో గురువారం జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్మల్ జిల్లా టీయూడబ్ల్యూజే(ఐజేయు) అధ్యక్షుడు కొండూరు రవీందర్,ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్,ఆధ్వర్యంలో జర్నలిస్టుల సభ్యత్వ నమోదు జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత కోసం,హక్కుల కోసం నిరంతరం పోరాడే యూనియన్ టీయూడబ్ల్యూజే,ఐజేయు అని అన్నారు.ఈ జర్నలిస్టుల సభ్యత్వ కార్యక్రమంలో సభ్యులు రవికుమార్,రాజేందర్ రెడ్డి,గుమ్ముల దినేష్ కుమార్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుల నియామకం



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల జిల్లాలో పలు మండలాలకు బిజెపి నూతన మండల అధ్యక్షులను జిల్లా సంస్థాగత ఎన్నికల ఇంచార్జి బద్దం లింగారెడ్డి గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, బిజెపి జాతీయ పార్టీ పిలుపు మేరకు దేశవ్యాపితంగా నాలుగు నెల నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చేసుకుని బూత్స్థాయిలో ప్రతి బూత్లో కమిటి నాయాకం జరిగిందని తెలిపారు. రాష్ట్ర పార్టీ ఆమోదంతో జిల్లాలోని 14 మండల అధ్యక్షులను ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇందులో మంచిర్యాల పట్టణ అధ్యక్షునిగా అమిరిశెట్టి రాజ్కుమార్, నస్పూర్కు సత్రం రమేష్, హాజీపూర్ మండల అధ్యక్షునిగా గడ్డం స్వామిరెడ్డి, లక్షెట్టిపేట మున్సిపల్ అధ్యక్షునిగా వీరమల్లు హరిగోపాల్, లక్షెట్టిపేట రూరల్ అధ్యక్షునిగా నాగిరెడ్డి హేమలతరెడ్డి, బెల్లంపల్లి పట్టణంకు దార కళ్యాణి, తాండూర్ అధ్యక్షునిగా దూడపాక భరత్, నెన్నెల అధ్యక్షునిగా కొంక సత్యనారాయణ, వేమనపల్లికి ఏట మధుకర్, చెన్నూర్ రూరల్ అధ్యక్షునిగా బూర రాజశేఖర్, భీమారంకు బోరకుంటి శంకర్, క్యాతనపల్లి మున్సిపాలిటికి ఠాకూర్ ధన్సింగ్, మందమర్రి రూరల్ అధ్యక్షునిగా గిరినాటి జనార్థన్లను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు రజినీష్ జైన్, దుర్గం అశోక్, పెద్దపల్లి పురుషోత్తం, వంగపల్లి వెంకటేశ్వర్లు, ఎనగందుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలతో జీవితం సర్వనాశనం..

**ప్రజాపక్షం/దిల్వార్పూర్ :** దిల్వార్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరోగ్యకరమైన కళాశాల ఆరోగ్యకరమైన అలవాట్లు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున జంతుశాస్త్రం అద్యాపకులు ఆనందం మాదక ద్రవ్యాల నిర్మూలన అంశంపై మాట్లాడుతూ ధూమపానం, కొకెన్, గుడుంబా,మద్యం మొదలైన వాటికి నేటి యువత బానిసలుగా మారుతున్న క్రమాన్ని చూస్తున్నాం.వాటి బారిన పడకుండా ప్రతి విద్యార్థి జాగ్రత్త పడాలని సూచించారు.మత్తు పదార్థాలకు అలవాటు పడితే శారీరక,మానసిక ఎదుగుదల లోపించి కొంత కాలానికి అనారోగ్యంతో జీవితాన్ని సర్వనాశనం అవుతుందని,కుటుంబంలో మన శ్యాంతి లేక కుటుంబం చిన్నా భిన్నం అవుతుంది.అని పేర్కొన్నారు.విద్యార్థి వీటి బారిన పడకుండా చూసుకోవడంతో పాటు, మత్తు పదార్థాలకు బానిసలు అయిన వారు డాక్టర్ ను సంప్రదించి కౌన్సిలింగ్ తీసుకోవాడం ద్వారా సాధారణ జీవితం కొనసాగించవచ్చు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన్,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహోపకరణాల శిక్షణ సర్టిఫికెట్స్ పంపిణీ ..

**ప్రజాపక్షం/దిల్వార్పూర్ :** దిలావర్పూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో గురువారం రోజున యాక్సెంచర్,ఈడీడీఐ ఆధ్వర్యంలో గృహపకరణాల తయారీపై శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా డిఆర్డిఏ ఏపిఎం సులోచన రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వ్యాపారవేత్తలుగా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వాతి,సీసీలు పోశెట్టి ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..

**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని కళ్యాణ్లక్ష్మి ,షాది ముబారక్,చెక్కుల పంపిణీ కార్యక్రమానికి నేడు స్థానిక శాసన సభ్యుడు పవర్ రామారావు పటేల్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాక్రయంలో లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారని,బిజెపి మండల అధ్యక్షుడు యాతాలం చిన్నారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున లబ్ధిదారులు గ్రామస్తులు,ప్రజా ప్రతినిధులు,బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరు కాగలరని అయన తెలిపారు.

## కేజీబీవీలకు జనవరి 12 నుండి సంక్రాంతి సెలవులు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని కేజీబీవీలకు ఈ నెల అనగా జనవరి 11న పని దినముగా నిర్ణయించబడిందని,కేజీబీవీ విద్యార్థులకు జనవరి 12 నుండి జనవరి 17 వరకు సంక్రాంతి సెలవులు నిర్ణయించబడినాయని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.కేజీబీవీ ప్రత్యేక అధికారులు,ఉపాధ్యాయులు గమనించి జనవరి 11న విద్యాలయాలను నిర్వహించవలసిందిగా తెలియజేయడం జరుగుతుంది.ఈ విషయాన్ని విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాలని కోరారు.విద్యార్థులకు జనవరి 12 నుండి జనవరి 17 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయని,జనవరి 18న విద్యాలయాలు తిరిగి పునః ప్రారంభించబడతాయని ఆయన తెలిపారు.

## పది విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ప్రజాపక్షం/తిర్యాని :** పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తిర్యాని మండల విద్యాధికారి కె. అంజయ్య ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అలాగే శనివారం నుండి సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ఇంటికి వెళ్లిన పిల్లలందరూ పాఠశాల పునఃప్రారంభం రోజున అందరు పాఠశాలకు తప్పకుండా రావాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన రంగవల్లుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా ప్రత్యేక అధికారి స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.